# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 184 | పేజీలు : 08 | సోమవారం | 13-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


జలవనరుల నిర్వహణపై..

## నేడు ఢిల్లీలో సదస్సు

**కేంద్ర, రాష్ట్రాల సమన్వయమే లక్ష్యం**

**8 ప్రధాన అంశాలు అజెండాగా కేంద్రం సమీక్ష**

**హాజరుకానున్న అన్ని రాష్ట్రాల అధికారులు**

**నేడు ఢిల్లీకి మంత్రి ఉత్తమ్.. జలశక్తి శాఖ, ఎన్డీఎస్ఏ ఉన్నతాధికారులతో భేటీ**



హైదరాబాద్ పల్స్,డెస్క్

దేశంలో జలవనరుల సుస్థిర నిర్వహణ, కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా సోమవారం ఢిల్లీలో కీలక సదస్సు జరగనుంది. కేంద్ర జలశక్తి శాఖ పరిధిలోని జల వనరులు, నదీ అభివృద్ధి, గంగా పునరుజ్జీవన విభాగం ఆధ్వర్యంలో 'రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జలవనరుల శాఖ అత్యున్నత కార్యదర్శుల అఖిల భారత సదస్సు'ను నిర్వహించనున్నారు. సుష్మాస్వరాజ్ భవన్‌లోని చాణక్య హాల్ ఈ సమావేశానికి వేదిక కానుంది. కేంద్ర జలశక్తిమంత్రి సి.ఆర్.పాటిల్ అధ్యక్షతన జరగనున్న ఈ సదస్సులో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులతోపాటు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్డీఎస్ఏ) తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సమావేశంలో జల

# నేడు దేవాదులకు సీఎం

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులతో కలిసి పరిశీలన**

**భూసేకరణ, ఇతర అంశాలపై అక్కడే సమీక్ష**

**తర్వాత హైదరాబాద్‌లో రాష్ట్ర ఎంపీలతో భేటీ**

**అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులకు ఆహ్వానం**

**రాష్ట్రానికి అందాల్సిన నిధులు, ప్రాజెక్టుల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తే అంశంపై చర్చ**

**కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ!**



హైదరాబాద్ పల్స్,డెస్క్

దేవాదుల ప్రాజెక్టు పురోగతి, నీటి విడుదల, ఇంకా చేపట్టాల్సిన పనులను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రాజెక్టు పర్యటనకు వెళుతున్నారు. ఆయనతో పాటుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర శాఖల మంత్రులు పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, సీతక్క కూడా వెళ్లనున్నారు. ఆదివారం సీఎం నివాసంలో జరిగిన భేటీలో దేవాదుల పరిశీలన, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బీఆర్ఎస్ నేతల విమర్శలు, కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా సోమవారం దేవాదులకు వెళ్లాలని నిర్ణయించారు. ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం రిజర్వాయర్లను నింపే కార్యక్రమం జరుగుతోంది. ఈ నెల 18 కల్లా ప్రాజెక్టు కింద ఉన్న అన్ని రిజర్వాయర్లను నింపాలని సాగునీటి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఆ కార్యక్రమం పురోగతితోపాటు దేవాదుల పంపుహౌస్, ఇన్‌టేక్ వెల్ పనుల పురోగతిని, నీటి తరలింపు సామర్థ్యాన్ని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పరిశీలిస్తారు. అలాగే ఏఐబీపీ పథకం కింద నడుస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపైనా అక్కడే సమీక్ష నిర్వహించనున్నారు. దేవాదుల పర్యటన అనంతరం సీఎం, మంత్రులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

**తెలంగాణ ఎంపీలతో ప్రత్యేక భేటీ**

ఈ నెల 20 నుంచి పార్లమెంటు వానాకాల సమావేశాలు మొదలవుతున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలతో భేటీ ఏర్పాటు చేశారు.

రేవంత్.. మీ రక్తదాహం ఇంకా

## తీరడం లేదా..?

**రైతుల కోసం రక్తాన్ని ధారపోస్తాం: కేటీఆర్**




హైదరాబాద్ పల్స్,డెస్క్

రైతులకు నీళ్లు ఇవ్వాలని అడిగితే నెత్తురు చల్లుతా అంటవా.. రక్త పిశాచీ.. 60 ఏళ్లుగా తెలంగాణ నెత్తురు తాగారు.. మీ రక్తదాహం ఇంకా తీరలేదా..? అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. "మలిదశ తెలంగాణ ఉద్యమంలో వేయిమందిని బలి తీసుకున్న మృగాలు మీరు.. తెలంగాణ బిడ్డల రక్తంతో చేతులు తడిచిన కాంగ్రెస్ పార్టీ తోడేళ్లమాదిరి రక్తం రుచి మరిగింది. పేగులు తెగేదాకా ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడిన వాళ్లం. నెత్తురు ఇస్తేనే.. నీళ్లు ఇస్తామనే కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతుంటే

## మరో.... 2

## 10 రోజులు ఎండలే

**22 తర్వాతే మంచి వర్షాలు**

# బస్సులు అగ్నికి ఆహుతి

**విజయవాడలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి**

**విజయవాడ ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం**

**అగ్నికి ఆహుతైన ఏడు ప్రైవేట్ బస్సులు**

**మెకానిక్ షెడ్‌లో మొదలైన మంటలు**

**ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు**

**ఘటనపై కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు**




హైదరాబాద్ పల్స్,డెస్క్

నగరంలోని ఆటోనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు

మరోసారి భగ్గుమన్న

## పశ్చిమాసియా



**ఇరాన్ ప్రతీకార చర్యలు... అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హర్మూజ్ మూసివేత**

**అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు**

**జోర్డాన్, ఖతార్, ఒమన్‌లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు**

**హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటన**

**తమపై దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక**

నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే


# ఊరుకునేది లేదు

**నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు : హరీశ్‌రావు**

**నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం**

**దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్**

**కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా**



హైదరాబాద్ పల్స్,డెస్క్

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు. మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుల కోసం నీళ్లు అడిగితే సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ

ఎన్డీఎస్ఏ ఏం చెబితే అది

## చేయడానికి సిద్ధం



**ఎన్డీఎస్ఏ ఏం చెబితే అది చేయడానికి సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సిద్ధం**

**కాళేశ్వరంతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా కావడానికి కారకులు కేసీఆర్, హరీశ్**

**వారు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**అప్పట్లో ఈటల ఆర్థిక మంత్రిగా ఉన్నందునే కేసీఆర్, హరీశ్‌ను కాపాడే పనిలో ఉన్నడు**

**రక్తం చిందించేంత ధైర్యం హరీశ్‌కు లేదు**

**హింసకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ ఫ్యామిలీ**

**హరీశ్ రెచ్చగొట్టే మాటల వల్లే ఉద్యమంలో ఆత్మహత్యలు: జగ్గారెడ్డి**

2

# 'కాళేశ్వరం' పునరుద్ధరణలో సర్కారు విఫలం

ఎన్‌డీఎస్ఏ సిఫారసులను అమలు చేయలేదేం?

కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరడం లేదేం?

సీఎంకు బహిరంగ లేఖలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రశ్న

హైదరాబాద్ పల్స్,డెస్క్

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడచిపోయినా జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ ) సిఫారసులను ఎందుకు అమలు చేయలేదని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో ప్రశ్నించారు. ఆ సిఫారసులను అమలు



కాంగ్రెస్ డైరెక్షన్..

# బీఆర్ఎస్ యాక్షన్

**ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ 'రక్త కన్నీరు-2' సినిమా చూపిస్తున్నాయి**

**బీఆర్ఎస్ పాపాలను రేవంత్ మోయడంలో మతలబు ఏంటి?**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



## రేవంత్.. మీ రక్తదాహం ఇంకా

# తీరడం లేదా..?

మొదటి పేజీ రువాయి

రైతుల కోసం ఎంత రక్తమైనా ధారపోయడానికి సిద్ధంగా ఉన్నాం" అని ఆదివారం ఎక్స్‌లో ఆయన పేర్కొన్నారు. కాగా, రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తే.. బీఆర్ఎస్ నాయకుల రక్తం చల్లితే పంటలు పండుతాయని సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో.. సోమవారం తెలంగాణ భవన్‌లో రేవంత్‌రెడ్డికోసం రక్తదానం కార్యక్రమం చేపట్టినట్లు బీఆర్ఎ?సవీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే

# ఊరుకునేది లేదు

మొదటి పేజీ రువాయి

రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదు

నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పంటల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శించారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు.

కరవు సమస్యను జఠిలం చేయొద్దు

నీళ్లు ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెప్తున్నారన్న హరీశ్‌రావు మేడిగడ్డ వద్ద కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. రూ.8.50 కోట్లతో కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని, వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం పని చేస్తోందని అన్నారు. రాజకీయాలకు పోయి కరవు సమస్యను జఠిలం చేయొద్దని సూచించారు.

ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులు

బీఆర్ఎస్ పదేళ్లలో కొత్తగా 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని, మహబూబ్‌నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తికి నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమేనని, 2023 నాటికి ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులకు పెరిగిందని వెల్లడించారు.

రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదు

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. చెప్పేందుకు విషయం లేకనే రేవంత్ రెడ్డి బూతులకు దిగారని, జారుడుబండపై ఉన్నందునే రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదని విమర్శించారు. షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని, ప్రశ్నించిన వాళ్ల రక్తం పారిస్తానని సీఎం అంటున్నారని ఆరోపించారు.

## 'కాళేశ్వరం' పునరుద్ధరణలో

# సర్కారు విఫలం

మొదటి పేజీ రువాయి

చేయకపోవడం వల్లే సాగు, తాగునీటి సంక్షోభం ఏర్పడిందన్నారు. ప్రాజెక్టు జియోటెక్నికల్, జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్, హైడ్రాలిక్ డిజైన్ పరీక్షలు నిర్వహించాలని రెండేళ్ల కిందట ఎన్‌డీఎస్ఏ సిఫారసు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే మూడు బ్యారేజీలను వినియోగించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి పునరుద్ధరించడం పోయి సీఎం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. విజిలెన్స్ కమిషన్, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కుమ్మక్కవడం వల్లే ఆయా కమిషన్ల సిఫారసులను అమలు చేయడం లేదని ఆరోపించారు. విజిలెన్స్ కమిషన్ సిఫారసులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్‌డీఎస్ఏ , సీడబ్ల్యూసీ వంటి సంస్థలు ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా సాంకేతిక అంశాలపై మాత్రమే దిశానిర్దేశం చేస్తాయని వివరించారు. సీఎం రేవంత్ మాత్రం మొత్తం ప్రాజెక్టు పునరుద్ధరణ బాధ్యత ఎన్‌డీఎస్ఏ పై నెట్టివేసేలా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమేనని విమర్శించారు. 'బ్యారేజీలకు ప్రమాదం తలెత్తకుండా ఉండాలంటే గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్‌డీఎస్ఏ సూచించింది. మేడిగడ్డ గేట్లు మూయకుండానే కన్నెపల్లి నుంచి పంపింగ్ చేయవచ్చని నిపుణులు స్పష్టం చేశార'ని పేర్కొన్నారు.



# బస్సులు అగ్నికి ఆహుతి

మొదటి పేజీ రువాయి

పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం మెకానిక్ షెడ్‌లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే, ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్‌లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## మరోసారి భగ్గుమన్న

# పశ్చిమాసియా

మొదటి పేజీ రువాయి

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హర్మూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది. రెండో దశలో ఖతార్‌లోని అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ కేంద్రాలను ధ్వంసం చేశామని పేర్కొంది. మూడో దశలో ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న అమెరికా లాజిస్టికల్ కేంద్రాలపై భారీ దాడి చేశామని తెలిపింది. ఇరాన్ సైన్యం కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై కమికాజే డ్రోన్లతో దాడులు చేసిందని, రాడార్ సైట్లు, ఆయుధ డిపోలను ధ్వంసం చేసిందని వెల్లడించింది. అమెరికా మళ్లీ దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. అమెరికా జోక్యం ఆగే వరకు హర్మూజ్ జలసంధి మీదుగా ఏ నౌకనూ అనుమతించబోమని స్పష్టం చేసింది.

## ఎన్డీఎస్ఏ ఏం చెబితే అది

# చేయడానికి సిద్ధం

మొదటి పేజీ రువాయి

కాళేశ్వరం బరాజ్‌లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎసఏ) ఏం చెబితే అది చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయి.. రూ.లక్ష కోట్ల ప్రజాధనం వృథా కావడానికి కారకులైన కేసీఆర్, హరీశ్‌రావులు ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే వారు కాళేశ్వరంపైన మాట్లాడాలన్నారు. గాంధీభవన్‌లో ఆదివారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు మేలు చేసే విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందే ఉంటుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే రాజకీయ సంస్కృతి తమ పార్టీదని పేర్కొన్నారు. రైతుల కోసం రక్తం చిందించేంత ధైర్యం హరీశ్‌రావుకు లేదన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృత స్థాయిలో ఉన్నప్పుడు యువకుల బలిదానాలు జరిగాయని గుర్తు చేసిన జగ్గారెడ్డి.. అవి జరిగింది హరీశ్‌రావు రెచ్చగొట్టే పనులు, మాటల వల్లనే కదా అంటూ నిలదీశారు. ఆ సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకున్న హరీశ్ అగ్గిపెట్టె మాత్రం మర్చిపోయాడన్నారు. హరీశ్‌రావుకు ఎవరు నచ్చకుంటే వారు సైకోలైపోతరా? సీఎం రేవంత్‌రెడ్డిని ఏదో ఒకటి అనాలనే లైన్‌ను హరీశ్ రావు తీసుకున్నాడని విమర్శించారు.



# నేడు దేవాదులకు సీఎం

మొదటి పేజీ రువాయి

దేవాదుల నుంచి తిరిగి వచ్చాక ప్రజాభవన్‌లో నిర్వహించే సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారు. దీనికి కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు, బీజేపీ, ఎంఐఎం లోక్‌సభ సభ్యులను, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులను ఆహ్వానించారు. భేటీలో వివిధ ప్రాజెక్టులు, కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలను ఎంపీలకు అందిస్తారు. నిధుల సాధనకు కార్యాచరణపై చర్చిస్తారు. ఈ సమావేశం అనంతరం భట్టి నివాసంలో కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్, భట్టి ప్రత్యేకంగా డిన్నర్ భేటీ నిర్వహించనున్నారు. ఏయే ఎంపీలు, ఏయే అంశాలపై పార్లమెంటులో మాట్లాడాలనే దానిపై దిశానిర్దేశం చేయనున్నారు.

## జలవనరుల నిర్వహణపై..

## నేడు ఢిల్లీలో సదస్సు

మొదటి పేజీ రువాయి

వనరుల సంరక్షణ, సంస్కరణలకు సంబంధించి ప్రధానంగా ఎనిమిది అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా 'ఆధునీకరణ-కమాండ్ ఏరియా అభివృద్ధి, నీటి నిర్వహణ (ఎమ్-సీఏడీడబ్ల్యూఎ)' పథకంపై సమీక్షిస్తారు. నీటి సంరక్షణలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు దేశవ్యాప్తంగా నెల రోజులపాటు చేపట్టబోయే ప్రత్యేక 'క్యాచ్ ది రెయిన్' ప్రచారంపై ముసాయిదాను ఖరారు చేస్తారు. నీటిపారుదల, వరద నిర్వహణ, బహుళ ప్రయోజన ప్రాజెక్టుల కోసం సవరించిన ముసాయిదా ప్రాజెక్ట్ మదింపు మార్గదర్శకాలు, జలాశయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆనకట్టల రూల్ కర్వ్ అమలు తీరుపైనా చర్చించనున్నారు. దీనితోపాటు జల సంస్కరణల చట్టం (ఎస్‌డబ్ల్యూఆర్ఎఫ్) అమలు, వచ్చే డిసెంబరు నాటికి దేశవ్యాప్తంగా 'సమగ్ర డ్యామ్ భద్రతా మూల్యాంకనాన్ని (సీడీఎస్ఈ)' పూర్తి చేయడంపై కార్యాచరణను రూపొందించనున్నారు. జల సంరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచే రాష్ట్రాలకు ఇచ్చే 'మోడల్ స్టేట్ వాటర్ అవార్డుల' కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావడంపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు.

నేడు ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

సోమవారం సీఎంతో కలిసి దేవాదుల ప్రాజెక్టును పరిశీలించనున్న మంత్రి ఉత్తమ్ తర్వాత ఢిల్లీకి వెళ్లనున్నారు. సాయంత్రం 6 గంటలకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి, ఇతర అధికారులతో భేటీ కానున్నారు. ఎన్డీఎ?సఏ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. ఏఐబీపీ పథకం కింద దేవాదులకు ఇంకా అందాల్సిన నిధుల విడుదల, మేడిగడ్డ పునరుద్ధరణ కోసం ఎన్డీఎస్ఏ సాంకేతిక కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

## కాంగ్రెస్ డైరెక్షన్..

# బీఆర్ఎస్ యాక్షన్

మొదటి పేజీ రువాయి


: కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రజలకు 'రక్త కన్నీరు-2' సినిమా చూపిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ దుయ్యబట్టారు. 'కాంగ్రెస్ డైరెక్షన్.. బీఆర్ఎస్ యాక్షన్ మూవీ.. రక్త కన్నీరు-2. 'రక్త కన్నీరు' నాగభూషణంను మించి నటనలో జీవిస్తున్నార'ని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాళేశ్వరాన్ని కూల్చి రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని నీటిపాలు చేస్తే.. ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరాన్ని కోమాలోకి నెట్టిందని విమర్శించారు. ఈ రెండు పార్టీల పాపాలకు తెలంగాణ రైతులు బలవుతున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ఎన్డీఎస్ఏపై నెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. 'ఆనకట్టల భద్రతా చట్టం-2021 ప్రకారం బ్యారేజీల యజమాని తెలంగాణ ప్రభుత్వమే. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ కమిటీలు సాంకేతిక సలహాలు మాత్రమే ఇస్తాయనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. బ్యారేజీ మరమ్మతు పనులు చేయాల్సింది.. బాధ్యత వహించాల్సింది కూడా ప్రభుత్వమే'నని పేర్కొన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎ?సఏ మూడుసార్లు నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని, పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని పదే పదే చెప్పినా ఎందుకు పెడచెవిన పెడుతున్నారని ప్రశ్నించారు.

## మరో....

# 10 రోజులు ఎండలే

మొదటి పేజీ రువాయి

వర్ష రుతువులోకి ప్రవేశించి నెల రోజులు దాటుతున్నా.. మేఘాల దోచూబులాట కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ ఎండలు దంచి కొడుతున్నాయి. మరో పది రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణుల అంచనా. ఎల్‌నినో కారణంగా వర్షాలు లేకపోవడంతో తెలంగాణలో పగటిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఏప్రిల్ మాదిరిగా ఎండలు కాస్తున్నాయి. ఈ నెల 15 వరకు పూర్తి పొడి వాతావరణం ఉంటుందని తెలంగాణ వెదర్‌మ్యాన్ బాలాజీ తెలిపారు. 16 నుంచి 19వ తేదీ మధ్యన అక్కడక్కడ తేలికపాటి వర్షాలు.. 22-30 మధ్య తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. మరోవైపు రాష్ట్రంలో 7 జిల్లాలను మినహాయిస్తే మిగిలిన అన్నింటా లోటు వర్షపాతమే నమోదైంది. ఈ నెలలో 8 సెం.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. ఇప్పటివరకు కేవలం 4 సెంటీమీటర్ల వానే కురిసింది.



# వర్షాల లేమితో సంక్షోభంలో రైతాంగం... తక్షణ చర్యలు చేపట్టాలి...

**గందమల్ల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలి...**

**బేజాడి కుమార్, ఏ.ఐ.కె.ఎం.ఎస్.జిల్లా కార్యదర్శి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** వర్షాభావం, పెరుగుతున్న సాగు ఖర్చులు, ఎరువులు, విత్తనాల కొరత, రైతులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం తదితర సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గందమల్ల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తే ఇవాళ దాని ద్వారా రైతులకు నీళ్లిచే వారని, ఇప్పటికైనా ఆ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఆదివారం తుర్కపల్లిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురవక ఇప్పటికే విత్తనాలు వేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఒకవైపు వర్షాభావం, మరోవైపు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరగడంతో సాగు వ్యయం భారీగా పెరిగిందని చెప్పారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ పరిస్థితులు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ రుణాలను సులభంగా మంజూరు చేయాలని, పంటలకు అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాభావంతో దెబ్బతిన్న రైతులను వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. రైతు పండించిన ప్రతి పంటకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని బేజాడి కుమార్ అన్నారు. రైతుల కోసం ప్రాజెక్టు అని, రైతుల భూములు లాక్కోవడంలో చూపిన శ్రద్ధ, ఆ ప్రాజెక్టును పూర్తి చేయడంలో లేదని, వెంటనే గందమల్ల నిర్మాణం పూర్తి చేసి, రైతులకు నీళ్లిస్తే కరువు సమయంలో ఆదుకునే వారని అన్నారు. పంట బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందేలా చూడాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి వెళ్తోందని ఆయన అన్నారు. రైతు, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, లేకపోతే ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి అంజయ్య, సుంచు రాములు, ఆర్. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు మరమ్మతులు చేపట్టి... వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలి

**: నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రం నుంచి ఆలేరు మండలానికి బస్సు సౌకర్యం లేక సోమారం, బొందుగుల, లక్ష్మక్కపల్లి, పారుపల్లి, గోధుమకుంట గ్రామాల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ అతి సమీపంలో ఉండే ఈ గ్రామాలకు సరైన రోడ్డు లేక గుంతలు పడి కంకర తేలి అధ్వాన్నంగా మారాయి. దీనితో ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకుండా పోయింది. దీనితో సరిమైన రవాణా వ్యవస్థ లేక విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజపేట రెవెన్యూ మండలానికి ఆలేరు ఏరియా ఆస్పత్రికి, కళాశాలకు వెళ్లడానికి రోజు విద్యార్థులు, ప్రజలు నానా కష్టాలు పడుతున్నారు. ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడపాలిసి వస్తుందని, ఇప్పటికైనా ఈ విషయంపై వెంటనే ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేసి బస్సు సౌకర్యం కల్పించాలని రోడ్డు, బస్సు సాధన సమితి సభ్యులు నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి కోరారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థులు సకాలంలో కళాశాలకు వెళ్లలేక చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు చేసి బస్సు సౌకర్యం కల్పించాలని రాజేశ్వర్ రెడ్డి కోరారు



# రామచంద్రపురంలో వైభవంగా 'మాంగళ్య షాపింగ్ మాల్' ప్రారంభోత్సవం

**సినీ నటి రాశీ ఖన్నా సందడి**

**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12 :**
సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు నియోజకవర్గం, రామచంద్రపురం లో నూతనంగా ఏర్పాటు చేసిన 'మాంగళ్య షాపింగ్ మాల్' ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ నూతన మాల్‌ను ప్రముఖ టాలీవుడ్ సినీ నటి రాశిఖన్నా రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్‌ను సందర్శించడానికి, హీరోయిన్‌ను చూసేందుకు అభిమానులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. . షాపింగ్ మాల్ నిర్వాహకులు రాశి ఖన్నా కు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాంచంద్రపురం మాజీ కార్పొరేటర్లు పుష్ప నగేష్ యాదవ్ రాజకీయ ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. నూతన వస్త్ర ప్రపంచాన్ని ప్రారంభించిన అనంతరం సినీనటి రాశి ఖన్నా మాట్లాడుతూ.. రామచంద్రపురం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మాంగళ్య 30 వ షోరూంను ప్రారంభించటం సంతోష దాయకమని, ఒకే చోట అన్ని రకాల ఆధునిక వస్త్ర శ్రేణిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వ్యాపారపరంగా ఈ మాల్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాంగళ్య ప్రొప్రైటర్ కాసం నమఃశివాయ మాట్లాడుతూ.. "రామచంద్రపురం పరిసర ప్రాంత ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అన్ని వర్గాల వారికి, అన్ని పండగలు, శుభకార్యాలకు సరిపోయే సరికొత్త కలెక్షన్స్‌ను హోల్‌సేల్ ధరలకే అందిస్తున్నామన్నారు. వంద రూపాయల నుంచి 4 లక్షల ఖరీదైన వస్త్రాలు తమ వద్ద విక్రయించనున్నట్లు తెలిపారు. నాణ్యతతో కూడిన వస్త్రాలను అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వ్యాపారవేత్తలు, స్థానిక నేతలు, షాపింగ్ మాల్ సిబ్బంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# పాకిస్తాన్ సర్వసైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ కు న్యూ టాస్క్– ఇకపై: తెరవెనుక అధికార కేంద్రం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12 :**
పాకిస్తాన్ సర్వసైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ మరోసారి తెరమీదికి వచ్చారు. పాకిస్తాన్ ప్రభుత్వ పాలనలో కీలక భాగస్వామి అయ్యారు. నూతన బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇప్పటికే తెరవెనుక అసలైన అధికార కేంద్రంగా చలామణి అవుతున్నట్లు భావిస్తోన్న ఆసిమ్ మునీర్.. ఇప్పుడు నేరుగా ఆ దేశ పాలనలో అడుగుపెట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించబోతోన్నారు. దేశంలో శరవేగంగా పెరుగుతున్న జనాభాను నియంత్రించడానికి ఉద్దేశించిన కమిటీలో ఆసిమ్ మునీర్ కు సభ్యత్వం కల్పించిందక్కడి ప్రభుత్వం. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఈ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఆయనకు కూడా సభ్యత్వం కల్పించారు. దేశంలో అత్యంత వేగంగా పెరిగిపోతున్న జనాభాను నియంత్రించేందుకు ఉద్దేశించిన కమిటీ ఇది. దీనికి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, అమలు తీరును నేరుగా పర్యవేక్షించనున్నారు ఆసిమ్ మునీర్. ఈ మేరకు పాక్ ఫెడరల్ హెల్త్ మినిస్టర్ సయ్యద్ ముస్తఫా కమల్ ఓ ప్రకటన చేశారు. పార్లమెంట్ హౌస్ కమిటీ జాయింట్ సమావేశంలో ఈ సమాచారాన్ని వెల్లడించారు. జనాభా పెరుగుదల సమస్యను అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా గుర్తించామని, అందువల్లే సర్వ సైన్యాధ్యక్షుడిని కూడా ఇందులో భాగస్వామ్యం కల్పించాల్సి వచ్చిందని వివరించారు. ప్రభుత్వం నియమించిన ఓ పాలనపరమైన కమిటీలో ఆయనకు సభ్యత్వం లభించడం ఇదే మొదటిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో పాకిస్తాన్ అయిదో స్థానంలో కొనసాగుతోంది.



ఇదే వేగంతో జనాభా పెరుగుదల కొనసాగితే.. రాబోయే 2030 నాటికి ఆ దేశం ఇండోనేషియాను సైతం దాటేసి ప్రపంచంలోనే నాలుగో అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరిస్తుందనే అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రతి ఏటా సుమారు 67 లక్షల మంది పిల్లలు జన్మిస్తున్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో లేకపోవడం, జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సమస్యలపై అక్కడి ప్రజల్లో అవగాహన లేకపోవడం వంటి అంశాలు దీనికి ప్రధాన కారణాలు. పాకిస్తాన్‌లో అమలవుతున్న ఆర్థిక వనరుల పంపిణీ విధానం కూడా జనాభా నియంత్రణకు శాపంగా మారింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రావిన్సులకు కేంద్ర నిధుల కేటాయింపు సుమారు 82 శాతం వరకు అక్కడి జనాభా ప్రాతిపదికన జరుగుతుంది. దీనివల్ల ఏదైనా ప్రావిన్స్ లో జనాభా తగ్గితే.. దానికి అందే నిధుల వాటా మరింత తగ్గిపోతుంది. దీన్ని నివారించేందుకు నిధుల కేటాయింపులో జనాభా వాటాను 82 శాతం నుంచి ఏకంగా 50 శాతానికి తగ్గించాలని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతిపాదించింది. పాకిస్తాన్ రాజ్యాంగంలోని 18వ సవరణ ప్రకారం జనాభా సంక్షేమ బాధ్యతలు ప్రాంతీయ ప్రభుత్వాల పరిధిలోనే ఉంటాయి. ఈ క్రమంలోనే కేంద్రం, ప్రావిన్సుల మధ్య సమన్వయం సాధించేందుకు ఆర్మీ చీఫ్‌తో పాటు ఆర్థిక, ప్రణాళిక, ఆరోగ్య శాఖల మంత్రులను ఈ కమిటీలోకి తీసుకున్నారు.

# శాయంపేటలో భారత్ పెట్రోల్ పంప్ ప్రారంభం

**ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శాయంపేట గ్రామంలో బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో నూతన భారత్ పెట్రోల్ పంపు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ప్రొఫెసర్ ఖాసీం, ఆర్టీఐ కమిషనర్ భూపాల్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు హాజరై పెట్రోల్ పంప్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కేంద్రాలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బోయిని సమ్మయ్య మరిన్ని వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువును కబ్జా చేసి చెరువు మట్టిని అక్రమంగా తరలింపు...

**బీఆర్ఎస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు పిన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి..**

**తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 80లో గల పెద్దమ్మ చెరువు నుంచి మట్టినీ అక్రమంగా తరలిస్తున్న తుర్కపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పిన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులకు శనివారం పిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా ఇదే వ్యక్తి చెరువును కబ్జా చేసి అక్రమంగా మట్టిని తరలిస్తే గ్రామస్థులు, ఆయ కట్టు రైతులు అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అధికారులు హెచ్చరించినప్పటికీ మళ్ళీ అదే విధంగా ఆక్రమణకు పాల్పడుతూ మట్టిని తరలించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని చెరువును పరిరక్షించాలని తద్వారా ఆయ కట్టు రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ ఫకీర్ కొండల్ రెడ్డిని సన్మానించిన సుబ్బురు సిద్దేశ్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి మండల నూతనంగా పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్‌గా నియమితులైన ఫకీర్ కొండల్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారు సిద్దేశ్ పెంచకలపాడు వార్డ్ నెంబర్ సిలువేరు శ్రీనివాస్ పాటు పలువురు నాయకులు ఫకీర్ కొండల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించిశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# పటాన్‌చెరు గడ్డ..బీఆర్‌ఎస్ అడ్డా..మాజీ మంత్రి హరీష్ రావు

**కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని స్పష్టం.**

**స్కామ్ ప్రభుత్వం పోయి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు**

**మాజీ మంత్రి హరీశ్ రావు**

**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12 :** సిగాచి మృతులకు నమ్మకద్రోహంకి ఘనత– రేవంత్ రెడ్డి, వ్యక్తి ఎస్ఐఆర్ ప్రక్రియపై అప్రమత్తత కోరారు; ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై హెచ్చరిక. మున్సిపల్ఎన్నికల్లో పటాన్‌చెరు బీఆర్ఎస్ విజయం.ఐదు మున్సిపాలిటీలు గెలిచి పటాన్‌చెరు వైపు తెలంగాణ దృష్టి పటాన్‌చెరులో ఘన స్వాగతం; జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు బీఆర్ఎస్ శ్రేణుల ముద్దు పలకరింపుజై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో పటాన్‌చెరు గులాబీ రంగులో మునిగి నిలిచిన రోజులు బీఆర్ఎస్ డిజిటల్ మెంబర్షిప్ అవగాహన సదస్సు: మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యఅతిథి.ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలు ఉన్నప్పటికీ పటాన్‌చెరు బీఆర్ఎస్ స్వాగతం మరవని అభిప్రాయము. హరీశ్రృతి ఓటును రక్షిస్తామని హామీ; కెసిఆర్‌కి రెండు లక్షల సభ్యత్వం గిఫ్ట్ అవుతుందని గూడెం మహిపాల్ రెడ్డి సిగాచి మృతులకు రాష్ట్రప్రభుత్వం ఆర్థికసాయంలేనంటూ తీవ్ర విమర్శలు రేవంత్ ప్రభుత్వం రూ.30 వేల కోట్ల భూముల విక్రయంపై మండిపాటు; సంక్షేమ పథకాలపై నిష్క్రియత 200 కోట్లు ఖర్చుతో పటాన్‌చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభంలో ప్రభుత్వ నిర్లక్ష్యం అంశం ఐటీ పార్క్‌కు కేటాయించిన భూమి విక్రయించబడిందని ఆరోపణ బూత్‌లెవల్ నుండి కార్యకర్తలుగా సార్ పై అప్రమత్తత, బి ఎల్ ఏ



ల చురుకుదనం అవసరం. గూడెం మహిపాల్ రెడ్డి రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం అంటున్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ మాజీ చైర్మన్ బాలమల్లు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో పాక్ మహిళ అరెస్ట్.. దేశం పేరు దాచిపెట్టి ఓటర్, రేషన్ కార్డులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, సెంట్రల్ డెస్క్:** కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్‌లో విస్తుపోయే ఘటన వెలుగుచూసింది. తమ జాతీయతను అధికారుల నుంచి దాచిపెట్టి.. అక్రమంగా రేషన్, ఓటర్ కార్డులు పొందిన ఓ పాకిస్థాన్ మహిళను, ఆమె కుమారుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బాగేపల్లి తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**యూఏఈలో పెళ్లి.. ఇండియాలో కాపురం:**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాగేపల్లికి చెందిన మహ్మద్ అయూబ్ ఖాన్ ఉపాధి కోసం యూఏఈ వెళ్లాడు. అక్కడే పాకిస్థాన్‌కు చెందిన ఫరా నాజ్ అనే మహిళను వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు మొత్తం నలుగురు పిల్లలు. వారిలో మహ్మద్ ఫర్దీన్ పాకిస్థాన్‌లో జన్మించాడు. దీంతో అయూబ్ ఖాన్, మిగతా ముగ్గురు పిల్లలు భారతీయ పౌరులు కాగా.. ఫరా నాజ్, ఫర్దీన్ ఇద్దరూ పాకిస్థానీలుగానే ఉండిపోయారు.

**గుట్టు రట్టయిందిలా..**

ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత.. ఫరా నాజ్, ఫర్దీన్ తమ పాకిస్థాన్ గుర్తింపును అధికారుల నుంచి దాచిపెట్టారు. స్థానికంగా తప్పుడు వివరాలు



సమర్పించి రేషన్ కార్డు, ఓటర్ ఐడీలను సైతం పొందారు. అయితే, చిక్కబల్లాపూర్ పోలీసులకు వచ్చిన అనుమానంతో వీరి అసలు గుట్టు రట్టయింది. పోలీసులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన డిప్యూటీ కమిషనర్.. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వారు వాస్తవాలను దాచిపెట్టి కార్డులు పొందారని నిర్ధారించుకున్న తర్వాత వెంటనే ఆ రేషన్ కార్డును రద్దు చేశారు. అలాగే, సంబంధిత అధికారులు వారి ఓటర్ కార్డును కూడా క్యాన్సిల్ చేశారు.

**తీవ్రమైన సెక్షన్ల కింద కేసు:**

ఈ పరిణామాల తర్వాత బాగేపల్లి తహసీల్దార్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. దీంతో పాకిస్థాన్‌కు చెందిన ఫరా నాజ్, ఫర్దీన్‌లపై భారతీయ న్యాయ సంహిత, ఫారినర్స్ యాక్ట్, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. వీరికి ఈ ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించడంలో స్థానికంగా ఎవరైనా సాయం చేశారా? అన్న కోణంలో తదుపరి విచారణ కొనసాగుతోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సాగునీటికి కరువు : బీజేపీ చీఫ్ రామచందర్ రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, తెలంగాణ బ్యూరో:**

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వానిది ఘోర వైఫల్యం అని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రామచందర్ రావు మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చేతకానితనాన్ని ఎండగడుతూ బీజేపీ చీఫ్ రామచందర్ రావు బహిరంగ లేఖ రాశారు.ఎన్డీఎస్ఏ నివేదికలను ఏమాత్రం పట్టించుకోకుండా, ఏకంగా మూడు వర్కింగ్ సీజన్లను వృథా చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇప్పుడు తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు కేంద్ర కమిటీపై నెపం నెట్టడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నేడు ఉత్తర తెలంగాణ రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు కరువైంది. తమ బాధ్యతలను విస్మరించి, నెపం ఇతరులపైకి నెట్టే కుటిల ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని రామచందర్ రావు హెచ్చరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుడు డిజైన్లు, నిర్మాణంలో లోపాల వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, బ్యారేజీ 2023 అక్టోబర్‌లో కూలిపోయింది. మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఈ బ్యారేజీ పునరుద్ధరణ విషయంలో ఎన్డీఎస్ఏ ఎప్పటికప్పుడు నివేదికలు ఇచ్చినప్పటికీ, ఆ కమిటీ సిఫారసులను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని ధ్వజమెత్తారు.ఎన్డీఎస్ఏ సూచించిన సూచనలను పరిగణనలోకి తీసుకుని మరమ్మతులు చేపట్టి ఉంటే.. రెండేండ్లలోనే పూర్తయ్యేది. బ్యారేజీ అందుబాటులోకి వచ్చి ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా మూడు బ్యారేజీలు అందుబాటులోకి రాలేదు. దీని కారణంగా, రాష్ట్ర ప్రజలు సుమారు 200 టీఎంసీల గోదావరి జలాలను వినియోగించుకోలేకపోతున్నారని బీజేపీ చీఫ్ తెలిపారు.ఎన్డీఎస్ఏ నిపుణులతో 2026 జూన్ 30న కమిటీ ఏర్పాటు చేసినట్లు నిన్న సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఎన్డీఎస్ఏ 2021 చట్టం ప్రకారం.. దెబ్బతిన్న బ్యారేజీల పునరుద్ధరణకు ప్రాజెక్టు యజమాని అంటే తెలంగాణ ప్రభుత్వమే బాధ్యత



వహించాల్సి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ కేవలం మార్గనిర్దేశం చేయడానికి మాత్రమే ఉన్నాయి. కానీ పునరుద్ధరణ ప్రక్రియకు ఎన్డీఎస్ఏ కమిటీ బాధ్యత వహిస్తుందని సీఎం చెప్పారు. ఇది సీఎం తన బాధ్యతను పూర్తిగా తప్పించుకుని రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎన్డీఎస్ఏ చట్టం ప్రకారం.. పునరుద్ధరణ పనులను అమలు చేయడం కూడా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతనే. కమిటీ రాష్ట్రానికి మార్గదర్శనం మాత్రమే చేస్తుంది అని రామచందర్ రావు స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమన్వయంతో వేగవంతం చేయాలి......!

**- అర్హత ఉన్న ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలి**

**- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్,జులై 12,జహీరాబాద్:**

కోహిర్,పట్టణంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆదివారం పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో సహకరించారు. డిజిటైజేషన్ ప్రక్రియ పురోగతిపై సంబంధిత సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేందుకు గడువు సమీపిస్తున్నందున అధికారులు, బూత్ లెవల్ అధికారులు బీఎల్ఓలు, బూత్ లెవల్ ఏజెంట్లు బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా, ఎవరూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజలు కూడా అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో 1,3వార్డుల కౌన్సిలర్లు బిఎల్ఓలు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం......!

**- కార్యక్రమంలో పాల్గొన్న మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 12,జహీరాబాద్:**

జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహిర్ మండలం కవేలి చౌరస్తా వద్ద నూతనంగా కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కార్యాలయాన్ని కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సువర్ణ మల్లన్న పాటిల్ మాట్లాడుతూ కోహిర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి అన్నిరకాల కృషి చేస్తానని, పార్టీ నియమాలకు కట్టుబడి ఉంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాడని కృషి చేస్తానని అన్నారు నాపైన నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత కట్టబెట్టినందుకు పార్టీకి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వానికి ప్రత్యేకంగా జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల అనుసరించి పార్టీ అభివృద్ధి చెప్పడతామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతితులుగా జహీరాబాద్ నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్,కోహిర్ మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్,కోహిర్ పట్టణ అధ్యక్షులు ముజాఫర్,తాజా మాజీ జడ్పీటీసీ జి. రాందాస్, కోహిర్ పట్టణ మాజీ అధ్యక్షులు శంషార్ అలీ, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, తాజా మాజీ ఎంపీటీసీలు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనిషి శరీరంలో లోపాలు.. ప్రకృతి చేసిన సర్దుబాటు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12 :**

మానవ శరీరం అద్భుతమైన నిర్మాణమే కావచ్చు.. కానీ అది ఒక పర్‌ఫెక్ట్ ఇంజినీరింగ్ డిజైన్ మాత్రం కాదు. లక్షలాది సంవత్సరాలుగా సాగిన జీవ పరిణామ క్రమంలో కాలానికి అనుగుణంగా జరిగిన కొన్ని సర్దుబాట్ల వల్లే మన శరీరంలో కొన్ని లోపాలు ఉండిపోయాయని తాజా అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది.'ది కాన్వర్జేషన్', 'సైన్స్ డైలీ' పత్రికల్లో ప్రచురితమైన పరిశోధనల ప్రకారం.. మనం నిత్యం ఎదుర్కొనే నడుము నొప్పి, కాన్పు కష్టాలు, పంటి నొప్పులు, కొన్ని రకాల నరాల బలహీనతలకు మన పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన శరీర నిర్మాణ మార్పులే కారణమని శాస్త్రవేత్తలు తేల్చారు. ప్రకృతి అనేది ఉన్న డిజైన్‌ను పూర్తిగా తుడిచేసి, కొత్తగా సున్నా నుంచి ఏదీ సృష్టించదని, పాత నిర్మాణాలపైననే చిన్న చిన్న మార్పులు చేసుకుంటూ వెళ్తుందని ఈ అధ్యయనం వివరించింది.

**అందుకే నడుము నొప్పి!**


మానవ వెన్నెముక మొదట నాలుగు కాళ్లతో నడిచే జీవుల కదలికలకు అనుగుణంగా రూపాంతరం చెందింది. కానీ, మానవుడు రెండు కాళ్లపై నిటారుగా నడవడం ప్రారంభించినప్పుడు, పరిణామ క్రమం పాత వెన్నెముకనే నిటారుగా మార్చింది తప్ప కొత్త నిర్మాణాన్ని సృష్టించలేదు. నాలుగు కాళ్లపై సమానంగా బరువు పడాల్సిన వెన్నెముక కాస్తా.. రెండు కాళ్లపైకి మారేసరికి వెన్నుపూస భాగంపై తీవ్ర ఒత్తిడి పడటం మొదలైంది. ఫలితంగానే నేటి ఆధునిక మానవుడికి నడుము నొప్పి, స్లిప్ డిస్క్, పోస్చర్ సమస్యలు ఇంత సర్వసాధారణంగా మారాయి.

**ప్రసవ వేదనకు కారణం ఇదే!**

మానవ పరిణామ క్రమంలో మానవుడి మేధస్సు పెరిగే కొద్దీ పిల్లల తల పరిమాణం (పెద్ద మెదడు వల్ల) పెరుగుతూ వచ్చింది. అదే సమయంలో రెండు కాళ్లపై వేగంగా, సమర్థవంతంగా నడవడానికి వీలుగా పెల్విస్ పరిమాణం కాస్త ఇరుకుగా మారింది. ఒకవైపు పెద్ద తల ఉన్న శిశువు, మరోవైపు ఇరుకైన పెల్విస్ భాగం.. ఈ రెండింటి మధ్య జరిగిన పరిణామ సర్దుబాటు వల్లే మానవులలో ప్రసవ ప్రక్రియ ఇతర జీవాల కంటే చాలా క్లిష్టంగా, వేదనతో కూడుకున్నదిగా మారింది.

**మారిన దవడలు.. రాని జ్ఞాన దంతాలు!**

ఆహార అలవాట్లు మారడం వల్ల కాలక్రమేణా ఆధునిక మానవుడి దవడ పరిమాణం చిన్నదవుతూ వచ్చింది. కానీ, నోట్లోని పళ్ళ సంఖ్య మాత్రం మునుపటిలాగే 32 గా ఉండిపోయింది. దవడలో స్థలం సరిపోకపోవడం వల్లే చివరి వరుసలో వచ్చే జ్ఞాన దంతాలు సరిగ్గా రాక, చిగుళ్లలోనే ఇరుక్కుపోయి తీవ్రమైన నొప్పి, ఇన్ఫెక్షన్లకు కారణమవుతున్నాయి. చాలా సందర్భాల్లో వీటికి సర్జరీ చేసి తొలగించాల్సి వస్తోంది.అలాగే మెదడు నుంచి స్వరపేటికకు వెళ్లే ఒక ముఖ్యమైన నరం నేరుగా వెళ్లకుండా, గుండెకు సంబంధించిన ప్రధాన రక్తనాళాల చుట్టూ తిరిగి చాలా పొడవైన మార్గంలో ప్రయాణిస్తుంది. ఇది కూడా ప్రాచీన శరీర డిజైన్ల వారసత్వమే తప్ప సమర్థవంతమైన ప్లాన్ కాదు. దీనివల్ల మెడ, ఛాతీ సర్జరీల సమయంలో ఈ నరం దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంటోంది.పరిణామ క్రమం అనేది కేవలం మనుగడకు, సంతానోత్పత్తికి తక్షణ అవసరాలను తీర్చడానికే ప్రాధాన్యత ఇస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అపెండిక్స్, చెవి కండరాల వంటి కొన్ని భాగాలు శరీరానికి పెద్దగా ఉపయోగపడకపోయినా.. అవి మనిషి బ్రతకడానికి పెద్దగా అడ్డుపడవు కాబట్టి లక్షల ఏళ్లుగా అలాగే సాగుతున్నాయి. మానవ శరీరంలో ఉన్న ఇలాంటి నిర్మాణ లోపాలను, సర్దుబాట్లను అర్థం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో మానవాళిని వేధించే పలు రోగాలకు, శారీరక సమస్యలకు మెరుగైన వైద్య పరిష్కారాలను కనుగొనవచ్చని పరిశోధకులు ముగించారు.



హైదరాబాద్ పల్స్
epaper.hyderabadpulsenews.in
GENERAL NEWS
సోమవారం
13-07-2025


## తెలంగాణలో 'ఎస్.ఐ.ఆర్' సర్వే పేరుతో బురిడీ..3 తులాల గోల్డ్ చైన్ అపహరణ!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:**
బీబీనగర్‌లో ఆదివారం ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కేటుగాళ్లుగా మారి ఓ దంపతులను నమ్మించి మూడు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ఎన్యూమరేషన్ సిబ్బందిగా మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కుక్కడోపు అందాలు, ఆమె భర్తను నమ్మించారు. ఫొటో తీసే సమయంలో మంగళసూత్రం కనిపించకూడదని చెప్పడంతో, అందాలు తన మెడలోని గొలుసును తీసి బయట నిల్చున్న తన భర్త చేతికి ఇచ్చారు.ఆ తర్వాత ఎస్ఐఆర్ ఫారమ్‌ను పూర్తి చేయడానికి సమీపంలోని గుడి వద్ద ఉన్న అధికారులను కలవాలని చెప్పి, ఆమెను తమతో పాటు కొద్ది దూరం నడిపించారు. దాదాపు 200 మీటర్లు వెళ్లాక, ఆ ఇద్దరు వ్యక్తులు ఒక్కసారిగా బైక్‌పై వెనక్కి వచ్చి, అందాలు భర్త చేతిలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బీబీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకోవడానికి ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన తుమ్మ నర్సింగ రావు కుటుంబానికి 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ రూ,4,000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎలుగల నరేందర్ మరియు సీనియర్ నాయకులు సరబ్ క్రిష్ణ, పూల సత్తయ్య, దారపు శంకర్, మల్యాల మహేష్, తాడెం యాదగిరి, దొనకొండ లాస్య కృష్ణా, మద్దెల భాను, నౌండ్ల గౌతం, సామల సాయి, బొడ్డు తరుణ్ పాల్గొన్నారు






# 5వేల కోట్ల భారీ బడ్జెట్.. తెలంగాణాకు కేంద్ర రైల్వేశాఖ అదిరిపోయే గుడ్ న్యూస్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, సెంట్రల్ డెస్క్:**
తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల ప్రగతిపైన రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సంచలన ప్రకటనలు చేశారు. నేడు హైదరాబాద్ లో పర్యటించిన ఆయన అనేక కీలక విషయాలను వెల్లడించారు. తెలంగాణాలో దక్షిణ భారతదేశంలో రవాణా రంగాన్ని పూర్తిగా మార్చేసేలా రైల్వే విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. తెలంగాణా రాష్ట్ర రైల్వే ప్రాజెక్ట్ లకు 5వేల కోట్ల భారీ నిధులను కేటాయించినట్టు చెప్పారు.

**వికసిత్ భారత్ 2047 సాంకేతికత పాత్ర సదస్సులో రైల్వే మంత్రి**
హైదరాబాద్ మహానగరాన్ని పరుగులు పెట్టించేలా రెండు ప్రధాన మెట్రో నగరాలైన చెన్నై మరియు బెంగళూరు లతో అనుసంధానం చేస్తూ సరికొత్త బుల్లెట్ రైలు కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీ వేదికగా నిర్వహించిన వికసిత్ భారత్ 2047 సాంకేతికత పాత్ర అనే ప్రతిష్టాత్మక సదస్సులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పాల్గొన్న రైల్వేశాఖ మంత్రి ఈ మేరకు పలు కీలక విషయాలను వెల్లడించారు.

**దక్షిణ భారతదేశ రాష్ట్రాలను కలుపుతూ బుల్లెట్ రైల్ కారిడార్:**
త్వరలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ బుల్లెట్ రైలు కారిడార్ ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ కొత్త బుల్లెట్ రైలు అందుబాటు లోకి వస్తే గంటకు 300 కిలోమీటర్ల నుంచి 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చని, కేవలం రెండున్నర నుండి మూడు గంటల లోపే గమ్యస్థానాలకు చేరుకోవచ్చని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి:**
దీనికి సంబంధించి డి.పి.ఆర్ పనులు తుది దశకు చేరుకున్నాయి అన్నారు. ఇక ఇదే సమయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. మొత్తం దేశవ్యాప్తంగా 1300 స్టేషన్ల ఆధునీకరణ పనులు చేపట్టామని, వెల్లడించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రంలోని 40 స్టేషన్లు ఉన్నాయని ముఖ్యంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను ప్రపంచ



స్థాయి రైల్వే స్టేషన్ గా తీర్చి దిద్దుతున్నామని ఆయన అన్నారు.

**బుల్లెట్ రైల్ కారిడార్ లకు సంబంధించి త్వరలో పనులు ప్రారంభం:**
ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ ల ఆధునీకరణ పనులు పూర్తి కావచ్చాయని అన్నారు. దక్షిణ భారత రైల్వే కారిడార్లలో అత్యంత సురక్షితమైన, అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నాము అని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బుల్లెట్ రైల్ కారిడార్ లకు సంబంధించి త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. తెలంగాణా రాష్ట్రానికి భారీ రైల్వే బడ్జెట్ కేటాయింపులు చేశామని చెప్పారు

## మన ధర్మమే మన దేశానికి రక్ష.. ఎంపీ ఈటెల రాజేందర్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, చైతన్యపురి :** లక్షల సంఖ్యలో సాదులుసంతులు ఈ దేశమే నా కుటుంబమని, నా పుట్టుకే మానవ కళ్యాణం కోసమని పనిచేస్తున్నారు కాబట్టే ఈకలియుగంలో కలికాలంలో ఈమాత్రమన్నా ప్రశాంతత ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఎల్బీనగర్ లోని సువర్ణ భారతి గోశాలలో ఏర్పాటు చేసిన భారత్ నేషనలిస్ట్ ఫోరం మూడవ వార్షికోత్సవ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భిన్న వైవిధ్యాలు ఉన్నా సుభిక్షంగా సురక్షితంగా కొనసాగుతున్న భారతదేశం మానవ కళ్యాణాన్ని కోరుకుంటుంది. అందుకే సర్వేజన సుఖినోభవంతు అనే నానుడి వచ్చిందన్నారు. మనతో సమానంగా ఉన్న చైనాలో ప్రజాస్వామ్యం లేదు. అనేక గల్ఫ్ దేశాలలో రాజరికమే తప్ప ప్రజాస్వామ్యం లేదన్నారు. ఏ సంస్కృతి ఉన్నా కలిసిమెలిసి జీవించే అవకాశాన్ని కల్పించింది భారతదేశం మాత్రమేనని తెలిపారు. ప్రపంచానికి సంస్కృతి సాంప్రదాయాలు సనాతన ధర్మాన్ని అందించింది కాబట్టి భారతదేశం విశ్వగురు అయిందని అమెరికాకు ఇంత పెద్ద చరిత్ర లేదన్నారు. ఇంత సంప్రదాయం ఉన్నా మన దేశంలో కనకూడని వినకూడని సమస్యలు వింటున్నప్పుడు మన ప్రాణం కొట్టుకుంటుందని ఆవేదన వ్యక్తం చేసారు.సమాజమంటే సంపద ఒకటే కాదు మానసిక ప్రశాంతత ఉన్న దేశమే అత్యంత సంపన్నమైన దేశమని పేర్కొన్నారు. ఉమ్మడి కుటుంబం మన దేశంలోనే చూస్తున్నాం. పాశ్చాత్య ధోరణిలో కొట్టుకుపోతున్న యువతకు మన విలువలు నేర్పించకపోతే దేశంలో ప్రశాంతత ఉండదన్నారు. దేశాన్ని రక్షించే సత్తా ప్రభుత్వాలకు మాత్రమే ఉండదని అది మన ధర్మానికి మాత్రమే



ఉంటుందని పేర్కొన్నారు. ఆయనతో పాటు పసర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ, హజీబు శ్రీనివాసరావు, చౌడవరపు కరుణాకర్, కుండకూల యాదయ్య, బీఎన్ఎఫ్ అధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వంశీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం సనాతన ధర్మానికి సంబంధించిన పలు పుస్తకాలను అయన ఆవిష్కరించారు.

## రేవంత్ పై స్విగ్గీ బాయ్ కామెంట్స్..! గుంటూరులో వైసీపీ నేత అరెస్ట్..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, తెలంగాణ డెస్క్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో వైఎస్సార్సీపీ నేత ఒకరు ఇవాళా అరెస్టు అయ్యారు. తెలంగాణ పోలీసులు ఇవాళ గుంటూరులో వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధిగా ఉన్న యనమల నాగార్జున యాదవ్ ను అదుపులోకి తీసుకుని హైదరాబాద్ కు తీసుకెళ్లారు. ఆయన అరెస్టుపై కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చిన పోలీసులు, స్థానిక నల్లపాడు పోలీసులకు పూర్తి వివరాలు ఇస్తామని చెప్పి వెళ్లిపోయారు.సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తాజాగా సాక్షి టీవీ చర్చలో నాగార్జున యాదవ్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ను స్విగ్గీ, జొమాటో బాయ్ అని ఆయన వ్యాఖ్యానించారు. టీవీ షో నడుపుతున్న కొమ్మినేని




శ్రీనివాసరావు అభ్యంతరం చెబుతున్నా వినకుండా పదే పదే రేవంత్ ను స్విగ్గీ, జొమాటో బాయ్ ముఖ్యమంత్రి అంటూ నాగార్జున యాదవ్ పలుమార్లు పేర్కొన్నారు. దీనిపై తెలంగాణలో కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ మేరేకు హైదరాబాద్ లో నమోదైన కేసు మేరకు తెలంగాణ పోలీసులు ఇవాళ గుంటూరుకు వచ్చి ఆయన్ను ఇంట్లోనే అరెస్టు చేశారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెలంగాణ పోలీసులు అని చెప్పి యనమల నాగార్జున యాదవ్ ను అరెస్టు చేసి తీసుకెళ్లాయని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు నాగార్జున యాదవ్ భార్యతో పాటు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం స్థానిక గుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాగార్జున యాదవ్ ను హైదరాబాద్ తీసుకెళ్లిన తర్వాత పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి అనంతరం కోర్టులో హాజరుపర్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే తెలంగాణకు వెళ్లి ఏపీ పోలీసులు రావణ్ తో పాటు జర్నలిస్ట్ కేవీఆర్ ను అరెస్టు చేసి ఏపీలో వరుసగా అరెస్టులు చేయడం, జైళ్లకు పంపడం చర్చనీయాంశంగా మారింది.

# 'కరెన్సీ' వేటలో... కోల్పోతున్న మనిషితనం

**నేడు సంపద అంటే బ్యాంకు బ్యాలెన్స్, ఖరీదైన కారు,**
**విలాసవంతమైన ఇల్లు, పెద్ద హోదా...**
**మనిషి విలువను అతని వ్యక్తిత్వంతో కాదు, అతని ఆర్థిక స్థితితో**
**కొలిచే పరిస్థితి ఏర్పడింది....**
**ఒకప్పుడు మనిషి సంపద అంటే మంచి పేరు, మంచి మనసు,**
**కుటుంబ బంధాలు, స్నేహితుల ఆప్యాయత, పొరుగువారి ప్రేమ**
**మనిషి డబ్బు కోసం పరిగెత్తడం తప్పు కాదు...**
**డబ్బు కోసం మనిషితనాన్ని కోల్పోవడమే ఈ కాలం చేసిన అతిపెద్ద తప్పు....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, తెలంగాణ బ్యూరో :** నేటి ప్రపంచం వేగంగా మారుతోంది. సాంకేతికత అభివృద్ధి చెందుతోంది. ఆదాయ అవకాశాలు పెరుగుతున్నాయి. జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయి. కానీ ఈ అభివృద్ధి వెనుక నెమ్మదిగా కనుమరుగవుతున్న ఒక అమూల్యమైన సంపద ఉంది–అది మనిషితనం.ఒకప్పుడు మనిషి సంపద అంటే మంచి పేరు, మంచి మనసు, కుటుంబ బంధాలు, స్నేహితుల ఆప్యాయత, పొరుగువారి ప్రేమ. నేడు సంపద అంటే బ్యాంకు బ్యాలెన్స్, ఖరీదైన కారు, విలాసవంతమైన ఇల్లు, పెద్ద హోదా. మనిషి విలువను అతని వ్యక్తిత్వంతో కాదు, అతని ఆర్థిక స్థితితో కొలిచే పరిస్థితి ఏర్పడింది.ప్రేమ కూడా ఇప్పుడు లాభనష్టాల లెక్కలు వేస్తోంది. స్నేహం ప్రయోజనం ఉన్నంతవరకే నిలుస్తోంది. బంధుత్వం కూడా ఆస్తుల చుట్టూ తిరుగుతోంది. డబ్బు లేకపోతే పలకరింపులు తగ్గిపోతున్నాయి. డబ్బు ఉంటే సంబంధాలు పెరుగుతున్నాయి. ఇదే నేటి సమాజం ఎదుర్కొంటున్న చేదు వాస్తవం.మనిషి చేతిలో నోట్లు పెరిగే కొద్దీ, అతని చుట్టూ నిజమైన మనుషులు తగ్గిపోతున్నారు. పెద్ద ఇళ్లు కట్టుకున్నాం కానీ అందులో కుటుంబ సభ్యులు కలిసి కూర్చొని మాట్లాడుకునే సమయం లేదు. విలాసవంతమైన జీవితం కోసం పరుగులు పెడుతున్నాం కానీ ప్రశాంతమైన జీవితం మాత్రం దొరకడం లేదు. ఇంట్లో నవ్వుల కంటే ఈఎంఐల నోటిఫికేషన్లు ఎక్కువ వినిపిస్తున్నాయి.డబ్బు అనేది ఒక సాధనం మాత్రమే; అది జీవిత లక్ష్యం కాదు. డబ్బుతో మందులు కొనవచ్చు కానీ ఆరోగ్యాన్ని కాదు. మంచం కొనవచ్చు కానీ నిద్రను కాదు. ఇల్లు కొనవచ్చు కానీ కుటుంబ ఆనందాన్ని కాదు. గడియారం కొనవచ్చు కానీ గడిచిన కాలాన్ని కాదు. ప్రపంచాన్ని కొనాలనుకున్నా, ఒక నిజమైన మనసును మాత్రం కొనలేం.ఎంతో సంపద కూడబెట్టినవారు కూడా చివరికి ఖాళీ చేతులతోనే వెళ్లిపోయారు. మనిషి మరణించినప్పుడు అతని బ్యాంకు ఖాతా, బంగారం, భూములు, నోట్లు ఏవీ అతనితో రావు. కానీ అతను ప్రేమించిన వారు, అతను ఆదరించిన బంధాలు, అతను చేసిన మంచిపనులు మాత్రమే అతని జ్ఞాపకంగా మిగులుతాయి.మన జీవితంలో డబ్బు అవసరం. కానీ డబ్బు కోసం తల్లిదండ్రులను, స్నేహితులను, అన్నదమ్ములను, జీవిత భాగస్వామిని, పిల్లలను నిర్లక్ష్యం చేయడం ఎన్నటికీ సమర్థనీయం కాదు. డబ్బు సంపాదించడంలో గెలిచి, బంధాలను కోల్పోతే అది విజయం కాదు–అది జీవితంలో జరిగిన అతి పెద్ద ఓటమి.ఈ వేగవంతమైన యుగంలో




మనం ఒకసారి మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి. మనం సంపాదిస్తున్నది కేవలం డబ్బేనా? లేక మనుషుల ప్రేమ, నమ్మకం, గౌరవం కూడా సంపాదిస్తున్నామా? మన పిల్లలకు ఆస్తులు మాత్రమే ఇస్తున్నామా? లేక విలువలు కూడా నేర్పిస్తున్నామా?చివరికి జీవితాన్ని అందంగా మార్చేది కరెన్సీ కాదు... మనుషులు. మనసును నింపేది సంపద కాదు... ప్రేమ. **గుర్తుండేది బ్యాంకు బ్యాలెన్స్ కాదు... మనం పంచిన ఆప్యాయత.**

**డబ్బును సంపాదించండి... కానీ డబ్బు కోసం మనిషితనాన్ని అమ్ముకోకండి.**

**ఎందుకంటే...**

కరెన్సీ మన అవసరాలను తీర్చగలదు... కానీ మన జీవితానికి అర్థాన్ని ఇచ్చే నిజమైన బంధాలను మాత్రం ఎప్పటికీ కొనలేదు. బంధాలను కాపాడుకోండి... మనిషితనాన్ని నిలబెట్టుకోండి... అదే నిజమైన సంపద.

**వేల్పుల మహేందర్**
**9912775834**
**అధ్యాపకులు.**



# యు.ఎ.పి.ఎ: ఏళ్ల తరబడి జైల్లో ఉండక్కర్లేదు..! సి.జె.ఐ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, సెంట్రల్ డెస్క్ :** దేశంలో కఠిన చట్టాల కింద నమోదైన కేసుల్లో ఏళ్ల తరబడి జైళ్లలోనే మగ్గిపోతున్న విచారణ ఖైదీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది. ఉగ్రవాద నిరోధక చట్టం (యు.ఎ.పి.ఎ), మనీలాండరింగ్, డ్రగ్స్ నిరోధక చట్టం వంటి కఠినమైన చట్టాల కింద నమోదయ్యే కేసుల విచారణను వేగవంతం చేయడం ఒక్కటే దీనికి ఏకైక మార్గమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు.బెయిల్ రాక, విచారణ పూర్తికాక ఏళ్ల తరబడి నిందితులు జైళ్లలోనే ఉండటంపై వ్యక్తమవుతున్న ఆందోళనలను ఆయన ప్రస్తావించారు. సుమారు 15 నెలల తన పదవీకాలంలో సగానికి చేరుకున్న సందర్భంగా ఒక ప్రముఖ జాతీయ పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సీజేఐ పలు కీలక విషయాలను పంచుకున్నారు.

**ఏడాదిలోనే విచారణ పూర్తి.. ప్రత్యేక కోర్టుల ఏర్పాటు!**

ఢిల్లీ అల్లర్ల కేసులు, ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్ వంటి వారు ఎదుర్కొంటున్న యు.ఎ.పి.ఎ కేసుల విచారణలో జరుగుతున్న ఆలస్యంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో సీజేఐ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నిర్దిష్ట కేసులపై నేరుగా స్పందించనప్పటికీ.. ఈ సమస్యను అధిగమించడానికి న్యాయవ్యవస్థ ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని ఆయన తెలిపారు. యు.ఎ.పి.ఎ, పి.ఎమ్.ఎల్.ఎ, ఎన్.డి.పి.ఎస్ కేసుల కోసం ప్రత్యేకంగా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు చెప్పారు.ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, కోర్టుల ఏర్పాటు ప్రక్రియ కూడా మొదలైందని తెలిపారు. ఈ ప్రత్యేక కోర్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి, ఏడాది కాల పరిమితిలోగా విచారణలు పూర్తి చేయడం ప్రారంభిస్తే.. విచారణ ఖైదీల సుదీర్ఘ బంధీలపై సాగుతున్న వివాదానికి తెరపడుతుందని సీజేఐ ఆశాభావం వ్యక్తం చేశారు.

**5 కోట్లు దాటిన కేసులు.. సామాన్యుడికి సుప్రీంకోర్టు దూరం కాకూడదు!**

ప్రస్తుతం న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు.. గుట్టలుగా పేరుకుపోతున్న కేసుల పెండింగేనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ట్రయల్ కోర్టుల్లో పెండింగ్ కేసుల సంఖ్య ఏకంగా 5.05 కోట్లకు చేరిందని ఆయన వివరించారు. ఇందులో దాదాపు 1.1 కోట్ల సివిల్ కేసులు ఉండగా, 3.9 కోట్ల వరకు క్రిమినల్ కేసులు ఉన్నాయి.అదే సమయంలో సుప్రీంకోర్టు సామాన్య ప్రజలకు మరింత అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. నేటికీ చాలామంది సామాన్యులు సుప్రీంకోర్టు అనగానే భయపడుతున్నారని, తమ కేసుల విచారణకు ఏళ్లు పడుతుందేమోనని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మంచి లాయర్లను పెట్టుకోలేమేమోనని ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ అపోహను తగ్గించడానికి ఉచిత న్యాయ సహాయం నాణ్యతను పెంచామని, సీనియర్ లాయర్లను దీని కోసం ఎంపానెల్ చేశామని ఆయన వెల్లడించారు.

**ట్రిబ్యునళ్లపై రిటైర్డ్ జడ్జీలు దృష్టి పెట్టాలి..**

జాతీయ హరిత ట్రిబ్యునల్, ఎన్‌సీఎల్టీ, ఐటీఏటీ వంటి ట్రిబ్యునళ్ల పనితీరు, వాటిపై ప్రజల్లో ఉన్న గుర్తింపుపై కూడా సీజేఐ స్పందించారు. కోర్టులపై భారం తగ్గించడానికి, ప్రత్యేక రంగాల వివాదాలను వేగంగా పరిష్కరించడానికి ఈ ట్రిబ్యునళ్లు ఏర్పాటయ్యాయని, వీటి విశ్వసనీయతను కాపాడటం చాలా ముఖ్యమని చెప్పారు.అయితే, ఇటీవల సర్వీస్ నిబంధనల్లో వచ్చిన మార్పుల వల్ల రిటైర్డ్ సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలు ఈ ట్రిబ్యునళ్లకు నేతృత్వం వహించడానికి ఆసక్తి చూపించడం లేదని ఆయన సున్నితంగా ప్రస్తావించారు. దేశ సేవగా భావించి ప్రతిభావంతులైన రిటైర్డ్ జడ్జీలు ఈ ట్రిబ్యునళ్ల బాధ్యతలను స్వీకరించాలని తాను కోరుతున్నట్లు సీజేఐ తెలిపారు. ట్రిబ్యునళ్ల నమ్మకత్వం, న్యాయవ్యవస్థ ప్రతిష్ట ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు.




# హార్ముజ్ లో భారతీయుల నౌకపై దాడి..! ఇరాన్ పై కేంద్రం ఫైర్..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, సెంట్రల్ డెస్క్:** అమెరికా-ఇరాన్ మధ్య తిరిగి ప్రారంభమైన యుద్ధ ప్రభావం భారత్ పై పడటం మొదలైంది . హార్ముజ్ జలసంధిలో ఒమన్ తీరం సమీపంలో భారతీయ సిబ్బందితో వెళ్తున్న జీఎఫ్ఎస్ గెలాక్సీ నౌకపై ఇరాన్ దాడి చేసింది. దీంతో ఇందులో ఉన్న 11 మంది తొలుత గల్లంతయ్యారు. వీరిలో 10 మందిని రక్షించారు. మరొకరు జాడ మాత్రం దొరకలేదు. ఈ ఘటనపై భారత్ భగ్గుమంది. ఇరాన్ దాడిని ఖండిస్తూ విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.ఇందులో విదేశాంగశాఖ.. "ఆదివారం రోజు ఉదయం ఒమన్ తీరం సమీపంలో 'జి.ఎఫ్.ఎస్ గెలాక్సీ' అనే వాణిజ్య నౌకపై జరిగిన దాడిని మేము ఖండిస్తున్నాము. ఆ నౌకలో ఉన్న 11 మంది భారతీయులలో ఇప్పటివరకు 10 మందిని రక్షించారు, ఒకరు గల్లంతైనట్లు సమాచారం," అని ఒక ప్రకటనలో తెలిపింది. గాలింపు, సహాయక చర్యల కోసం మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం ఒమన్ అధికారులతో సమన్వయం



చేసుకుంటోందని వెల్లడించింది. ఓడపై జరిగిన దాడితో అది మంటల్లో చిక్కుకుందని, దీంతో తప్పించుకునేందుకు సిబ్బంది దూకేసినట్లు తెలుస్తోంది.హార్ముజ్ జలసంధిని మరోసారి మూసివేసినట్లు ఇరాన్ ప్రకటించడానికి కొద్దిసేపటి ముందు, సైప్రస్ జెండాతో ఉన్న జి.ఎఫ్.ఎస్ గెలాక్సీపై తాము హెచ్చరిక కాల్పు జరిపినట్లు ఇరాన్ పేర్కొంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో హార్ముజ్ పై పట్టుబిగించేందుకు టెహ్రాన్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ దాడి జరిగింది. గెలాక్సీ నౌకపై దాడి తరువాత ఈ జలమార్గంలో అనుమతి లేని మార్గంలో నౌక ప్రయాణిస్తోందని ఇరాన్ పేర్కొంది. అంతేకాదు ఈ ఘటనపై ఎలాంటి ప్రతీకార చర్యకైనా తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని కూడా హెచ్చరించింది. ఈ నేపథ్యంలో భారత్ ఏం చేయబోతోందన్నది కీలకంగా మారింది.

# భువనగిరి–చిట్యాల నాలుగు లేన్ల రోడ్డుకు శంకుస్థాపన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** రామన్నపేటలో ఆదివారం స్టేజ్-1, ప్యాకేజ్-2/7లో భాగంగా రూ.339.59 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 109.3 కిలోమీటర్ల పొడవైన రహదారుల అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనగిరి నుంచి చిట్యాల వరకు రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించే నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, భువనగిరి -- చిట్యాల నాలుగు లేన్ల రహదారి కోసం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, రహదారి పూర్తయితే జిల్లాలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.దశాబ్దాలుగా ఈ రహదారి విస్తరణ కోసం ప్రజలు ఎదురుచూస్తుండగా, ప్రజా ప్రభుత్వం ఆ కోరికను నెరవేరుస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, రహదారి భద్రత మెరుగుపడి, రవాణా సౌకర్యాలు విస్తరించి, ప్రాంతీయ వాణిజ్యం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు లభించనుందని పేర్కొన్నారు. అలాగే వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.



ప్రభుత్వం రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# శకం ముగిసింది: అమ్మ లాలిపాట శాశ్వతంగా ఆగిపోయింది



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, తెలంగాణ బ్యూరో :** దక్షిణ భారత సినీ సంగీత సామ్రాజ్యాన్ని దశాబ్దాల పాటు తన అమృత గానంతో ఏకఛత్రాధిపత్యంగా ఏలిన 'గానకోకిల' ఎస్. జానకి (88) అంతిమ యాత్ర అశ్రునయనాల మధ్య ముగిసింది. కోట్లాది మంది సంగీతాభిమానులను అలరించిన ఆ మధుర గొంతుక శాశ్వతంగా మూగబోవడంతో సంగీత ప్రపంచం



శోకసంద్రంలో మునిగిపోయింది. వయోభారం, అనారోగ్య సమస్యల కారణంగా శనివారం రాత్రి మైసూరులోని అపోలో ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన జానకమ్మ భౌతికకాయానికి ఆదివారం సాయంత్రం కన్నీటి వీడ్కోలు పలికారు.జానకమ్మ భౌతికకాయాన్ని ఈ ఉదయం 8 గంటల నుంచి ప్రజల సందర్శనార్థం మైసూరులోని చారిత్రాత్మక మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచారు. ఆ మధుర గాయనిని చివరిసారిగా చూసేందుకు వేలాది మంది అభిమానులు, సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. జానకమ్మ పాడిన అజరామరమైన పాటలను గుర్తుచేసుకుంటూ, ఆమెతో తమకున్న అనుబంధాన్ని స్మరిస్తూ అభిమానులు కన్నీరుమున్నీరయ్యారు. ఒక తరం సంగీత శకానికి ముగింపు పడినట్లుగా ఆ ప్రాంగణమంతా శోకతప్త హృదయాలతో నిండిపోయింది.

**ప్రభుత్వ లాంఛనాలతో ఘన నివాళి!**

సంగీత ప్రపంచానికి ఆమె చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా కర్ణాటక ప్రభుత్వం ఎస్. జానకి అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి, శృతి తప్పని ఆ గాన సరస్వతికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మైసూరు సమీపంలోని కనియనహుండి వద్ద జానకమ్మ మనవరాలు అప్సర, ఇతర కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

**సెలవు జానకమ్మా.. నీ పాట ఎప్పటికీ అమరమే!**

జానకమ్మ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు సినీ పరిశ్రమకు చెందిన చిరంజీవి, కమల్ హాసన్, రజనీకాంత్, ఇళయరాజా వంటి అగ్రనేతలు, దిగ్గజాలు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. అమ్మ లాలిపాట నుంచి విరహ గీతం వరకు, భక్తి పాటల నుంచి జానపదాల వరకు ప్రతి భావాన్ని తన గొంతులో పలికించిన జానకమ్మ లేని లోటు ఎవరూ పూర్చలేనిది. రూపం కరిగిపోయినా, కాలం కలిసిపోయినా.. దక్షిణ భారతం ఉన్నంత కాలం ప్రతి ఇంట్లో, ప్రతి గుండెలో జానకమ్మ గొంతు మ్రోగుతూనే ఉంటుంది. శతాబ్దపు గానకోకిలకు హైదరాబాద్ పల్స్ న్యూస్ తరపున నూతన శకపు అశ్రు నివాళులు!




# మళ్లీ యుద్ధం..హోర్ముజ్ జలసంధి మూసివేతతో భారత్‌కు పెను ముప్పు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, సెంట్రల్ డెస్క్:** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా విఫలం కావడంతో పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. జూన్ నెలలో కుదిరిన అవగాహన ఒప్పందం తర్వాత ఇరు దేశాల మధ్య దాడులు కాస్త తగ్గినప్పటికీ, తాజా ఉద్రిక్తతలు అత్యంత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. సైప్రస్ పతాకంతో ప్రయాణిస్తున్న 'జి.ఎఫ్.ఎస్ గెలాక్సీ' అనే వాణిజ్య నౌకపై ఇరాన్ క్షిపణి దాడి చేయడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందానికి ముగింపు పలికారు.ఇరాన్‌కు చెందిన క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలతో పాటు నౌకాదళ స్థావరాలే లక్ష్యంగా అమెరికా సెంట్రల్ కమాండ్ మూడు రోజులుగా వరుస దాడులకు దిగింది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకల ద్వారా ఏకంగా 300కు పైగా ఇరాన్ లక్ష్యాలపై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. దీనికి ప్రతిచర్యగా ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' (హోర్ముజ్ జలసంధి) సముద్ర మార్గాన్ని తదుపరి నోటీసు ఇచ్చే వరకు పూర్తిగా మూసివేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. అమెరికా ఒత్తిళ్లకు లొంగేది లేదని, ఇరాన్ నిబంధనల ప్రకారమే ఈ మార్గం తెరుచుకుంటుందని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ పరిణామాలతో గల్ఫ్ దేశాలైన యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ వంటి దేశాలు తమ ఎయిర్ డిఫెన్స్ (వైమానిక రక్షణ) వ్యవస్థలను అప్రమత్తం చేశాయి. ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను, డ్రోన్లను గల్ఫ్ దేశాలు గాల్లోనే అడ్డుకుంటున్నాయి.ఈ అంతర్జాతీయ ఉద్రిక్తతలు భారతదేశాన్ని తీవ్ర ఆందోళనలోకి నెట్టాయి. ప్రపంచ ఇంధన రవాణాలో ఐదో వంతు వాటా ఉన్న హోర్ముజ్ జలసంధి మూతపడటం భారత్‌కు పెద్ద దెబ్బ కానుంది. భారత్ తన ముడిచమురు దిగుమతులను ఇతర దేశాల ద్వారా ప్రత్యామ్నాయాలు వెతుక్కున్నప్పటికీ, వంటగ్యాస్ విషయంలో మాత్రం గల్ఫ్ దేశాలపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. దేశీయంగా అవసరమయ్యే ఎల్పీజీలో 60 శాతాన్ని భారత్ విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుండగా, అందులో 90 శాతం గ్యాస్ ఈ హోర్ముజ్ జలసంధి గుండానే రవాణా అవుతుంది. ఈ సముద్ర మార్గం సుదీర్ఘకాలం మూతపడితే భారత్‌లో వంటగ్యాస్ ధరలు సామాన్యుడికి భారంగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు ధర రికార్డు స్థాయిలో బ్యారెల్‌కు 79 డాలర్లకు చేరువవడంతో ఇంధన ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.మరోవైపు, గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కోటి మందికి పైగా భారతీయ పౌరుల భద్రత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. ఇప్పటికే ఈ తాజా ఘర్షణల్లో ఎనిమిది మంది భారతీయులు ప్రాణాలు కోల్పోగా, దెబ్బతిన్న వాణిజ్య నౌకలోని 11 మంది భారతీయ సిబ్బందిలో 10 మందిని రక్షించారు, మరొకరు గల్లంతయ్యారు. దీంతో భారత నౌకాదళం గల్ఫ్ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయ నౌకలకు రక్షణగా 'ఆపరేషన్ సంకల్ప్'ను ముమ్మరం చేసింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ ఉద్రిక్తతలను తీవ్రంగా ఖండిస్తూ, పౌర రవాణా నౌకలపై దాడులను ఆపాలని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చర్చలు జరపాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.



## బ్రేక్‌ఫాస్ట్ లేదా స్నాక్స్‌లా పనిచేసే అద్భుతమైన పోషకాహారం ఇది.. ఎలా తయారు చేయాలంటే..



ఉదయాన్నే తీసుకునే అల్పాహారం రోజంతా శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉండే బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతోపాటు కండరాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే బిజీ జీవితంలో చాలామంది అల్పాహారాన్ని వదిలేయడం లేదా పోషకాలు తక్కువగా ఉండే ఆహారాన్ని ఎంచుకుంటుంటారు. అలాంటి వారికి ముందురోజే సిద్ధం చేసుకునే కాఫీ చియా యోగర్ట్ బౌల్ మంచి ఎంపికగా ఉంటుంది. ఈ రెసిపీలో చియా గింజలు, గ్రీక్ యోగర్ట్, కాఫీ, ఖర్జూరాలు వంటి పోషకాలు అధికంగా ఉండే పదార్థాలను ఉపయోగిస్తారు. ఇవి ప్రోటీన్, ఫైబర్‌తోపాటు శరీరానికి అవసరమైన శక్తిని అందించి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. అల్పాహారంగా మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన డెజర్ట్‌గా కూడా దీన్ని తీసుకోవచ్చు.

ఏమేం కావాలి..

ఈ రెసిపీ తయారు చేయడానికి కాఫీ చియా పుడ్డింగ్ కోసం 2 టేబుల్ స్పూన్ల (20 గ్రాములు) చియా గింజలు, 1 టీస్పూన్ ఇన్‌స్టంట్ బ్లాక్ కాఫీ లేదా కప్పుచినో పౌడర్, 2 నిండుగా టేబుల్ స్పూన్ల (90 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్ అవసరం. క్యారమలైజ్డ్ ఖర్జూరాల కోసం 1 టేబుల్ స్పూన్ (10 గ్రాములు) తేనె, 1 టీస్పూన్ వెన్న, గింజలు తీసిన 2 ఖర్జూరాలు తీసుకోవాలి. అలాగే యోగర్ట్ బౌల్ కోసం 4 నిండుగా టేబుల్ స్పూన్ల (180 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్, ముందుగా సిద్ధం చేసిన 1 టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్, క్యారమలైజ్డ్ ఖర్జూరాలు, 10 గ్రాముల డార్క్ చాక్లెట్ తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా ఒక చిన్న గిన్నెలో చియా గింజలు, ఇన్‌స్టంట్ కాఫీ పొడి, రెండు టేబుల్ స్పూన్ల గ్రీక్ యోగర్ట్ వేసి బాగా కలపాలి. కాఫీ పూర్తిగా కలిసేలా చేసి, మూతపెట్టి కనీసం రెండు గంటలు లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి. దీంతో చియా గింజలు విస్తరించి పుడ్డింగ్‌లా తయారవుతాయి.

ఎలా చేయాలి..

తర్వాత ఒక నాన్‌స్టిక్ పాన్‌లో తేనె, వెన్న వేసి వేడి చేయాలి. అందులో గింజలు తీసిన ఖర్జూరాలను వేసి సుమారు ఐదు నిమిషాలు రెండు వైపులా తిప్పుతూ వేయించాలి. అవి మెత్తగా మారి తేనె పాకం పూతలా పట్టే వరకు ఉడికించాలి. ఇప్పుడు ఒక సర్వింగ్ బౌల్‌లో మిగిలిన గ్రీక్ యోగర్ట్ వేసి, దానిపై ఒక టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్‌ను వేసి స్వల్పంగా కలపాలి. అనంతరం వేడిగా ఉన్న క్యారమలైజ్డ్ ఖర్జూరాలను యోగర్ట్‌పై అమర్చి, పై నుంచి డార్క్ చాక్లెట్ తురుము చల్లాలి. ఖర్జూరాల వేడి వల్ల చాక్లెట్ కొద్దిగా కరిగి మరింత రుచిని అందిస్తుంది. ఈ కాఫీ చియా యోగర్ట్ బౌల్‌ను ఉదయం అల్పాహారంగా, సాయంత్రం ఆరోగ్యకరమైన స్నాక్‌గా లేదా తీపి తినాలనిపించినప్పుడు పోషకవిలువలతో కూడిన డెజర్ట్‌గా ఆస్వాదించవచ్చు.

## వంగపల్లి వేదికగా రూ.358 కోట్ల బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన...

**భారీ ర్యాలీ, ఘన స్వాగతం,**
**విజయవంతమైన బహిరంగ సభ.....**

**పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల, ప్రభుత్వ విప్ బీర్ల, భువనగిరి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి,**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద సుమారు రూ.358 కోట్ల నిధులతో హ్యామ్ పథకం కింద చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడి ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, వ్యాపార వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమానికి ముందు రాయగిరి నుండి వంగపల్లి గ్రామం వరకు దాదాపు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో వాహనాలు, కార్యకర్తలు పాల్గొనడంతో మొత్తం మార్గం కాంగ్రెస్ పార్టీ జెండాలతో, నినాదాలతో మారుమోగింది. ప్రజలు రహదారుల వెంట నిలబడి నాయకులకు ఘన స్వాగతం పలికారు.ర్యాలీ అనంతరం వంగపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మరియు ఇతర ప్రజాప్రతినిధులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, పూల వర్షం మధ్య నాయకులను సభా వేదిక వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి



కార్యక్రమాలు, రహదారుల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మరిన్ని అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, పార్టీ శ్రేణులు, అధికారులు, మహిళలు, యువకులు, రైతులు, వేలాది మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ ప్రాథమిక వైద్య పరికరాలు ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాల్సిందే.. అసాధారణ రీడింగ్ వస్తే ఆందోళన వద్దు..

ఇంట్లో పిల్లలు, వృద్ధులు లేదా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఉంటే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, శరీర ఉష్ణోగ్రత, ఆక్సిజన్ స్థాయి వంటి కీలక ఆరోగ్య సూచీలను ఎప్పటికప్పుడు గమనించడం చాలా ముఖ్యం. ఇందుకోసం కొన్ని ప్రాథమిక వైద్య పరికరాలను ఇంట్లోనే ఉంచుకోవడం అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఈ పరికరాల్లో అసాధారణ రీడింగ్ కనిపించగానే భయపడకుండా, ప్రశాంతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. డిజిటల్ థర్మామీటర్, బీపీ మానిటర్, పల్స్ ఆక్సీమీటర్, అవసరమైతే గ్లూకోమీటర్, నెబ్యులైజర్, అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్ ప్రతి ఇంట్లో ఉండటం మంచిది. ఇవి ఆరోగ్య పరిస్థితిలో వచ్చే మార్పులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు సహాయపడతాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిలో ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. అత్యవసర సమయంలో కుటుంబ సభ్యుల్లో భయాందోళనలు తగ్గించి, వైద్యులకు సరైన సమాచారం అందించడంలో కూడా ఈ పరికరాలు ఉపయోగపడతాయి

హెచ్చరికగా భావించాలి..

అయితే ఏదైనా పరికరంలో అసాధారణ రీడింగ్ కనిపించిన వెంటనే అది తీవ్రమైన సమస్య అని భావించకూడదు. మొదట కనిపించిన రీడింగ్‌ను ఒక హెచ్చరికగా మాత్రమే పరిగణించి, మరోసారి సరిచూసుకోవడం అవసరం. ఎందుకంటే కొన్నిసార్లు పరికరాన్ని సరిగా ఉపయోగించకపోవడం లేదా ఇతర కారణాల వల్ల కూడా తప్పుడు రీడింగ్ వచ్చే అవకాశం ఉంటుంది. రక్తపోటు ఎక్కువగా లేదా చాలా తక్కువగా కనిపిస్తే ముందుగా కొద్దిసేపు ప్రశాంతంగా కూర్చొని మళ్లీ బీపీని పరీక్షించాలి. డైనింగ్ కుర్చీలో నిటారుగా కూర్చొని, చేతిని టేబుల్‌పై సపోర్ట్ ఇచ్చి కొలిస్తే సరైన ఫలితం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆందోళన, నొప్పి, ఇటీవల చేసిన శారీరక శ్రమ, బీపీ కఫ్‌ను సరిగా ధరించకపోవడం వంటి కారణాల వల్ల కూడా రీడింగ్ మారుతుంది. అలాగే బీపీ కొలిచే ముందు కనీసం గంటపాటు టీ, కాఫీ తాగకుండా ఉండాలి. దగ్గు మందులు, ముక్కు దిబ్బడ తగ్గించే మందులు లేదా నెబ్యులైజేషన్ వాడిన తర్వాత కూడా బీపీ, పల్స్ తాత్కాలికంగా పెరిగే అవకాశం ఉంటుంది.

రీడింగ్ అసాధారణంగా ఉంటే..

గ్లూకోమీటర్‌లో రక్తంలో చక్కెర స్థాయి ఒక్కసారిగా ఎక్కువగా లేదా తక్కువగా కనిపిస్తే ముందుగా చేతులను శుభ్రంగా కడిగి మళ్లీ పరీక్షించాలి. వేళ్లపై ఆహార అవశేషాలు లేదా శానిటైజర్, స్పిరిట్ అవశేషాలు ఉండటం వల్ల కూడా తప్పు రీడింగ్ వస్తుంది. చెమటలు పట్టడం, తల తిరగడం, అయోమయం, తీవ్రమైన దాహం వంటి లక్షణాలు కూడా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. మరో వేలితో మళ్లీ పరీక్షించడం లేదా సాధ్యమైతే మరో గ్లూకోమీటర్‌తో పోల్చి చూడడం కూడా మంచిది. థర్మామీటర్‌లో అధిక జ్వరం నమోదైతే ముందుగా ఉష్ణోగ్రతను సరిగ్గా కొలిచామా లేదా అని నిర్ధారించుకోవాలి. శరీరానికి తగినంత నీరు అందేలా చూసుకోవాలి. జ్వరం ఎక్కువసేపు కొనసాగడం, శ్వాస



తీసుకోవడంలో ఇబ్బంది, అయోమయం లేదా ఫిట్స్ వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సహాయం పొందాలి.

లక్షణాలు కూడా ఉంటే..


పల్స్ ఆక్సీమీటర్‌లో ఆక్సిజన్ స్థాయి తక్కువగా కనిపిస్తే చేతులను వెచ్చగా ఉంచి, కదలకుండా కొద్దిసేపు ఉండి మళ్లీ పరీక్షించాలి. చల్లని వేళ్లు, రక్తప్రసరణ సరిగా లేకపోవడం లేదా పరికరాన్ని సరిగ్గా అమర్చకపోవడం వల్ల కూడా తక్కువ రీడింగ్ వస్తుంది. మళ్లీ పరీక్షించిన తర్వాత కూడా ఆక్సిజన్ స్థాయి తక్కువగానే ఉండి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఆరోగ్య పరికరాలు చూపించే సంఖ్యలు ఉపయోగకరమైన సూచనలు మాత్రమే. వాటితోపాటు శరీరంలో కనిపించే లక్షణాలను కూడా తప్పనిసరిగా గమనించాలి. అసాధారణ రీడింగ్ కనిపించినప్పుడు భయపడకుండా మరోసారి పరీక్షించి, అవసరమైతే వెంటనే వైద్య సలహా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

## చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలంటే
## కేవలం స్కిన్ కేర్ ఉత్పత్తులు సరిపోవు.. ఇవి కూడా అవసరమే..

చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలంటే కేవలం ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు వాడటం మాత్రమే సరిపోదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చర్మంపై రాసుకునే క్రీములు, సీరమ్‌లతోపాటు రోజువారీ ఆహారంలో ఉండే పోషకాలు కూడా చర్మ ఆరోగ్యంపై కీలక ప్రభావం చూపుతాయి. సరైన పోషకాహారం చర్మానికి లోపలి నుంచి పోషణ అందించి సహజమైన మెరుపును తీసుకురావడంలో సహాయపడుతుంది. ఇటీవలి పరిశోధనల ప్రకారం మనం తీసుకునే ఆహారం శరీరంలోని వాపు (ఇన్‌ఫ్లమేషన్) స్థాయిని, అలాగే చర్మ రక్షణ పొర (స్కిన్ బ్యారియర్) పనితీరును ప్రభావితం చేస్తుంది. ఈ రెండు అంశాలు చర్మ ఆరోగ్యం, తేమ, మృదుత్వం, కాంతిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. అందుకే స్కిన్‌కేర్‌తోపాటు సమతుల్యమైన ఆహారానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

సార్డిన్స్ చేపలు, అవకాడో..

చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సార్డిన్స్ చేపలు, అవకాడో కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. సార్డిన్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉండటంతో ఇవి శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా చర్మ కణాల ఆరోగ్యానికి అవసరమైన ప్రోటీన్, విటమిన్-డి, సెలీనియం కూడా ఇందులో లభిస్తాయి. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చర్మ రక్షణ పొరను బలపరచడంలో సహాయపడతాయి. దీంతో చర్మం తేమను ఎక్కువసేపు నిల్వ చేసుకుని పొడిబారకుండా ఉంటుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కాలుష్యం, సూర్యకిరణాలు వంటి పర్యావరణ ప్రభావాల నుంచి చర్మ కణాలను రక్షించడంలో దోహదపడతాయి. చర్మం బిగుతుగా, మృదువుగా, కాంతివంతంగా కనిపించేందుకు కూడా ఇవి ఉపయోగపడతాయి.



చర్మ రక్షణ వ్యవస్థ బలోపేతం..

సార్డిన్స్, అవకాడో కలయిక ఒకే సమయంలో శరీరంలోని వాపును నియంత్రించడంతోపాటు చర్మ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసే పోషకాలను అందిస్తుంది. అందుకే చర్మ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే వారు ఈ ఆహారాలను తమ డైట్‌లో చేర్చుకోవడం ప్రారంభించాలి. అయితే ఒక్క ఆహారం తిన్నంత మాత్రాన రాత్రికి రాత్రే చర్మం మెరుస్తుందని భావించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరైన నిద్ర, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా మాత్రమే చర్మం దీర్ఘకాలంలో ఆరోగ్యంగా, సహజమైన కాంతితో కనిపించే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణపై
# డ్యాన్సర్ల మధ్య గొడవ


శేరిలింగంపల్లి, జూలై 12: తెలుగు ఫిలిమ్ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో ఎన్నికల నిర్వహణపై వివాదం నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం రాయదుర్గంలోని కార్యాలయంలో రెండు వర్గాలుగా విడిపోయిన డ్యాన్సర్లు గొడవకు దిగారు. ఎన్నికలు నిర్వహించాలని పిలుపునివ్వడంతో కార్మికశాఖ అధికారి అసోసియేషన్ కార్యాలయానికి వచ్చారు. సభ్యుల అనుమతి లేకుండానే ఎన్నికలకు వెళ్తున్నారని అధికారి ముందే మరో వర్గానికి చెందిన డ్యాన్సర్లు గొడవకు దిగారు. ఎన్నికలు నిర్వహించాలని శేఖర్ మాస్టర్ వర్గం పట్టుబడుతుండగా, ఎన్నికల ప్రక్రియ నిలిపివేయాలని జానీ మాస్టర్ వర్గం గొడవ పడినట్టు పోలీసులు తెలిపారు. ఒక వర్గం సభ్యులు ఎన్నికల ప్రక్రియను రద్దు చేయాలని రాయదుర్గం పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.





# SPORTS

## గెలుపు దిశగా భారత్...
## యస్తికా రికార్డు శతకం



లండన్ : ప్రఖ్యాత లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టులో భారత జట్టు విజయానికి నాలుగు వికెట్ల దూరంలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో యస్తికా భాటియా (158 బంతుల్లో 113, 14 ఫోర్లు) లార్డ్స్‌లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా బ్యాటర్‌గా రికార్డు శతకం చేయగా సెకండ్ ఇన్నింగ్స్‌ను భారత్ 341/7 వద్ద డిక్లేర్డ్ చేసింది.154/1తో మూడో రోజు ఆట ఆరంభించిన భారత్.. స్మృతి (70) వికెట్ త్వరగానే కోల్పోయినా యస్తికా, రిచా ఘోష్ (50 నాటౌట్) రాణించడంతో ప్రత్యర్థి ఎదుట 457 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిలిపింది. భారీ ఛేదనలో మూడో రోజు ఆట చివరికి ఇంగ్లిష్ జట్టు.. 40 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 130 రన్స్ చేసింది. అమీ జోన్స్ (52 బ్యాటింగ్) ఆ జట్టును ఆదుకుంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలవాలంటే ఆఖరి రోజు 327 రన్స్ చేయాలి.

# రెండడుగుల దూరంలో..
# క్వార్టర్స్‌లో రెచ్చిపోయిన అర్జెంటీనా

కాన్సాస్ సిటీ (యూఎస్) : సాకర్ ప్రపంచకప్‌లో వరుసగా రెండో ట్రోఫీయే లక్ష్యంగా సాగుతున్న డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా ఆ దిశగా మరో అడుగు ముందుకేసింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఉత్కంఠగా సాగిన పోరులో అర్జెంటీనా.. 3-1తో స్విట్జర్లాండ్‌ను ఓడించి సెమీస్‌కు ప్రవేశించింది. నిర్ణీత సమయంలో స్కోర్లు 1-1తో సమమైనా ఎక్స్‌ట్రా టైమ్‌లో రెండు గోల్స్‌తో రెచ్చిపోయిన మెస్సీ సేన.. 72 ఏండ్ల తర్వాత ఈ టోర్నీ క్వార్టర్స్‌కు చేరిన స్విస్‌కు చెక్ పెట్టింది. అర్జెంటీనా తరఫున అలెక్సిస్ మ్యాక్ అలిస్టర్ (10వ నిమిషంలో), జులియన్ అల్వారెజ్ (112వ), లౌటారో మార్టినెజ్ (120ం1వ) చెరో గోల్స్ చేసి తమ జట్టును తిరుగులేని స్థితిలో నిలిపారు. స్విస్ నుంచి డన్ డొయె (67వ) ఏకైక గోల్ కొట్టాడు. ఈ గెలుపుతో అర్జెంటీనా.. వచ్చే గురువారం ఇంగ్లండ్‌తో జరుగబోయే సెమీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది.

**నిలువరించిన స్విస్**

రౌండ్ ఆఫ్-32లో కాబొ వెర్డెతో, ప్రిక్వార్టర్స్‌లో ఈజిప్ట్‌తో జరిగిన మ్యాచ్‌లతో పోలిస్తే అర్జెంటీనా ఈ పోరులో ఆది నుంచే ప్రత్యర్థిపై ఎటాకింగ్‌కు దిగింది. కానీ ఆటలో బంతిపై సగం కంటే ఎక్కువసేపు బంతిని తమ నియంత్రణలోనే ఉంచుకున్నా స్విస్ రక్షణ శ్రేణి వారిని సమర్థవంతంగా నిలువరించింది. ఆట ఆరంభంలోనే వచ్చిన కార్నర్ కిక్‌ను అర్జెంటీనా గోల్‌గా మలుచుకుంది. మెస్సీ అందించిన బంతిని గోల్ పోస్ట్‌కు సమీపంలో ఉన్న అలిస్టర్.. తలతో నెట్‌లోకి పంపి గోల్స్ ఖాతా తెరిచాడు. ఆ తర్వాత స్విస్ డిఫెన్స్‌తో మెస్సీ అండ్ కో.ను విసిగించింది. గత 5 మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులకు 3 గోల్స్ మాత్రమే ఇచ్చుకున్న ఆ జట్టు.. అర్జెంటీనా గోల్స్ చేయకుండా నిలువరించడంలో పూర్తిగా విజయవంతమైంది. సెకండాఫ్‌లో



స్విట్జర్లాండ్ ప్లేయర్ల నుంచి బంతిని అందుకున్న డోయె.. దుర్భేధ్యమైన అర్జెంటీనా డిఫెన్స్‌ను దాటుకుంటూ గోల్ సాధించడంతో స్కోర్లు సమమయ్యాయి. అయితే ఆ కొద్దిసేపటికే ఆ జట్టు బ్రీల్ ఎంబోలాకు రెడ్ కార్డు రావడంతో పదిప్లేయర్లతోనే ఆడినా ప్రత్యర్థిని అడ్డుకోవడంలో సఫలమైంది.

**ఫినిషింగ్ టచ్**

నిర్ణీత సమయంలో గోల్స్ కోసం ఇరుజట్లు యత్నించినా ఫలితం లేకపోవడంతో ఆట అదనపు సమయానికి దారితీయసింది. దీంతో గత మ్యాచ్‌ల్లో మాదిరిగానే అర్జెంటీనా అభిమానుల్లో మరోసారి ఉత్కంఠ రేగింది. అయితే స్విస్ గోల్ కార్నర్ సమీపం నుంచి లోపెజ్ అందించిన పాస్‌ను అందుకున్న అల్వారెజ్.. బాక్స్ ఆవలినుంచి బంతిని స్విస్ డిఫెన్స్ ప్లేయర్ల తలల మీదుగా బలంగా తన్ని గోల్ కొట్టడంతో అర్జెంటీనా ఊపిరి పీల్చుకుంది. ఎక్స్‌ట్రా టైమ్ ముగుస్తుందనగా మార్టినెజ్ చేసిన సూపర్ గోల్‌తో ఆ జట్టు ఘనవిజయం సాధించింది.

**బెల్లింగ్‌హమ్ డబుల్ ధమాకా**

వరల్డ్ కప్ ఫేవరెట్లలో ఒకటైన ఇంగ్లండ్ సైతం మెగా టోర్నీ సెమస్‌కు చేరుకుంది. ఆదివారం తెల్లవారుజామున మియామి గార్డెన్స్‌లో జరిగిన పోరులో ఇంగ్లండ్.. 2-1తో నార్వేను చిత్తుచేసి ఆ జట్టు పోరాటానికి తెరదించింది. టోర్నీలో దుమ్మురేపుతున్న ఇంగ్లిష్ స్టార్ ప్లేయర్ జూడ్ బెల్లింగ్‌హమ్ (45ం2వ, 93వ) డబుల్ ధమాకాతో ఆ జట్టు 2018 తర్వాత వరల్డ్ కప్ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రూప్, నాకౌట్ దశలో స్ఫూర్తిధాయక ఆటతో ఆకట్టుకున్న నార్వే పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. ఆండ్రియస్ (36వ) గోల్‌తో మ్యాచ్‌లో తొలి గోల్ కొట్టి ఆ తర్వాత ప్రత్యర్థికంటే ఎక్కువసార్లు ఇంగ్లిష్ గోల్ పోస్ట్‌పై ఎదురుదాడులకు దిగినా నార్వేకు హ్యారీ కేన్ సేన ఆ అవకాశమివ్వలేదు. కానీ ఫస్టాఫ్ స్టాపేజ్ టైమ్‌తో పాటు నిర్దేశిత సమయం ముగుస్తుందనగా బెల్లింగ్‌హమ్ మ్యాజిక్‌తో 'త్రీ లయన్స్' సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.